# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 73 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 04 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 73 05-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## గుంటూరు డివిజన్ పరిధిలో ఉద్యోగుల కొరత.. రైళ్ల రద్దు




**గుంటూరు రైల్వే:** గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఉద్యోగుల కొరతతో కొన్ని ప్యాసింజరు రైళ్లను రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నెల 4న జరిగే రైల్వే గ్రూప్–బి పరీక్షకు ఉద్యోగులు ఎక్కువ మంది హాజరవుతున్నారు. ఈ పరీక్ష రైల్వేల్లో పని చేస్తున్న వారికి మాత్రమే నిర్వహిస్తారు. దీంతో కొన్ని రైళ్లను నిలిపివేశారు. ఈ నెల 3 నుంచి 5 వరకు విజయవాడ–గుంటూరు (57201), గుంటూరు–విజయవాడ (57202), గుంటూరు–మాచర్ల (57203), మాచర్ల–గుంటూరు (57204), నడికుడి–మాచర్ల (57205), మాచర్ల–నడికుడి (57206), 4, 5 తేదీల్లో కాచిగూడ–నడికుడి (67779), నడికుడి–కాచిగూడ (67780) రైళ్ల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు డివిజన్ రైల్వే అధికారి తెలిపారు.

### ఉగ్రవాదం మానవాళికి

## అతిపెద్ద ముప్పు

### ప్రధాని మోడీ

### అంగోలా అధ్యక్షుడితో మోడీ భేటీ



**న్యూఢిల్లీ మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోడీ ప్రస్తావించారు. పహల్గాం దాడి నేపథ్యంలో

- తరువాయి 2లో..

### ఘనంగా జరిగిన అమరావతి నిర్మాణ

## పునఃప్రారంభం

### సీఎం చంద్రబాబు



**అమరావతి మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తులో అభివృద్ధికి నాంది పలికే ప్రాజెక్ట్‌గా నిలిచిన అమరావతి రాజధాని పనుల పునః ప్రారంభ కార్యక్రమం విజయవంతంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమాన్ని అపూర్వంగా విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి పాల్గొన్న ప్రజలను ఉద్దేశిస్తూ, వారి ఉత్సాహం, మద్దతే తమ ప్రభుత్వానికి గొప్ప శక్తినిచ్చాయి అని తెలిపారు. రాజధాని నిర్మాణానికి భూములు సమర్పించిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారు ఇచ్చిన త్యాగం ఏ ఇతర రాష్ట్రంలో కనిపించదని కొనియాడారు. అదే విధంగా, అమరావతి

- తరువాయి 2లో..

### అన్నం పెట్టే రైతులకు..

## సున్నమా?

మద్దతు ధరల కోసం రైతులు రోడ్డెక్కితే కూటమి నేతలకు పట్టదా?

మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యత సర్కార్‌కు లేదా?

మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం.

కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా?

ఎక్స్ వేదికగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫైర్

**తాడేపల్లి, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్రంలో ఏ ఒక్క పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్క ఎకరాకు సంబంధించి

- తరువాయి 2లో..



### ఏపీ భవన్‌కు

## బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




:ఢిల్లీలోని ఏపీ భవన్‌కు శుక్రవారం రాత్రి బాంబు బెదిరింపు వచ్చింది. భవన్‌లోని ఆడిటోరియంలో బాంబు పెట్టామంటూ గుర్తు తెలియని దుండగుడు ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్‌కు మెయిల్ చేశాడు. శుక్రవారం రాత్రి 8.30 గంటలకు ఏపీ భవన్‌లోని అంబేడ్కర్ ఆడిటోరియంలో 'పూలే' జీవితకథ ఆధారంగా నిర్మించిన సినిమాను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా ఈ మెయిల్ వచ్చింది. ఆ సమయంలో కమిషనర్ ముంబైలో ఉన్నారు. వెంటనే భవన్ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో భవన్‌లో భద్రతా విధులు నిర్వర్తిస్తున్న తెలుగు రాష్ట్రాల పోలీసులు, ఢిల్లీ పోలీసులతో కలిసి గంటకుపైగా తనిఖీలు నిర్వహించారు.



### వచ్చే నెల 21న

## విశాఖకు ప్రధాని

**విశాఖపట్నం, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వచ్చే నెల 21వ తేదీన విశాఖలో నిర్వహించనున్న కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి విశాఖ జిల్లా అధికారులకు సమాచారం అందింది. విశాఖలో ఏటా తూర్పు నౌకాదళం, ఆంధ్ర విశ్వవిద్యాలయం, జిల్లా యంత్రాంగం వేర్వేరుగా యోగా దినోత్సవాలు నిర్వహిస్తుంటాయి. ఈ కార్యక్రమాలలో మోదీ పాల్గొననున్నారు.




### గ్రూప్ 1 మెయిన్స్

## ఎగ్జామ్స్ ప్రారంభం

### తొలిసారి ట్యాబ్ ద్వారా ప్రశ్నాపత్రాలు పంపిణీ

**విజయవాడ మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

–ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహించే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఈ మెయిన్స్ పరీక్షలు మే 3 నుండి మే 9 వరకు కొనసాగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. కాగా ఈ పరీక్షల కోసం ప్రశ్నాపత్రాలను ట్యాబ్ ద్వారా అభ్యర్థులకు అందించడం విశేషం.. ఇక రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం వంటి నాలుగు ప్రధాన నగరాల్లో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు స్పష్టం చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 4,496 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. వీరిలో విశాఖలో 1,190 మంది, విజయవాడలో 1,801 మంది, తిరుపతిలో 911 మంది, అనంతపురంలో 594 మంది అభ్యర్థులు ఉన్నారు. పరీక్షా రోజున అభ్యర్థులు ఉదయం 8:30 నుంచి 9:30 గంటల మధ్యలో తమ పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో గరిష్ఠంగా 9:45 వరకు మాత్రమే ప్రవేశం అనుమతించబడుతుంది. ఆ తర్వాత వచ్చేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించరని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాల్సి ఉంటుంది. పరీక్ష సమయం ముగిసే వరకు అభ్యర్థులకు హాలులోనే ఉండాల్సి ఉంటుంది.

### • నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

## ఏపీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో

# 175 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్..

### ఎంబీఏ అర్హతగా.. యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులు భర్తీ..

**అమరావతి మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది.. ఇప్పటికే మెగా డీఎస్సీ సహా పలు రకాల పోస్టుల భర్తీకి సిద్ధమైన సర్కార్.. ఇప్పుడు ఏపీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో 175 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది.. ఎంబీఏ అర్హతగా.. యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులు భర్తీ చేయనుంది.. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్, ప్రభుత్వ %ౖ%4 కార్యక్రమ సమన్వయానికి.. కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులు భర్తీకి సిద్ధమైన కూటమి ప్రభుత్వం.. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రస్తుతం ఏడాది కాలానికి ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.. ఆ తర్వాత పరిస్థితిని బట్టి పొడిగించే అవకాశం లేకపోలేదు..

ఇక, ఏపీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో భర్తీ చేయనున్న 175 పోస్టుల భర్తీకి సంబంధించిన అర్హతలు, దరఖాస్తులు, వేతనానికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఎంబీఏ లేదా పీజీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.60 వేల వేతనాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది.. ఈ ఉద్యోగాలకు అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.. మే 13వ తేదీ దరఖాస్తులకు చివరితేదీ కాగా.. విద్యార్హతలు, రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా పోస్టులను భర్తీ చేయనున్నారు.. 2025 మే 1వ తేదీ నాటికి అభ్యర్థికి 40 ఏళ్లకు మించకుండా ఉండాలి.. ఈ పోస్టులు సంబంధించిన అర్హతలు, దరఖాస్తులు, వేతం.. తదితర పూర్తి వివరాల కోసం https://apsdpscareers.com/YP.aspxలో చూసుకోవచ్చు..



### ఈ నెల 7న గుంటూరులో

## సీఎం చంద్రబాబు పర్యటన !

**అమరావతి మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 7వ తేదీన గుంటూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గుంటూరు నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్యంగా గుంటూరు నగరంలోని శంకర్ విలాస్ వద

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం
దినపత్రిక

## సంపాదకీయం

# ఇప్పుడు మనం ఏం చేయాలి?

సిసలైన ఉద్వేగాలు సాటి మనుషులకు అర్థమవుతాయి. ఉద్వేగాలలోని నిజాయితీ ఉద్దేశాలలో ఉండదు. 'పహల్‌గామ్' ఘటన తరువాత ఏర్పడిన ఉద్వేగాలనూ, ఉద్దేశాలనూ కాస్త ముందు వెనుకలుగా వేరు చేసి మనమంతా ఒక్కటిగా శత్రువును ఎదుర్కొందాం అనే సందేశాన్ని ఇవ్వడంలో దేశవాసులు దాదాపు సఫలీకృతమయ్యారనే చెప్పాలి. అయితే అదంత సులువు కాలేదు. ఉద్వేగాలున్నవారు వాట్సప్‌లలో మునివేళ్లను కదిలించినంత వేగంగా ఉద్వేగాలున్నవారు కదిలించలేకపోయారు. అయినప్పటికీ వేగంగా మేలుకొని జవాబు చెప్పడానికి ప్రయత్నించారు. ఇందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవాల్సిందే.

ఏప్రిల్ 22న కశ్మీర్ పహల్‌గామ్ ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులు మరణించారన్న వార్త వినగానే ముందు మనిషిగా, తర్వాత ముస్లింగా ఎంతో బాధను, ఆందోళనను అనుభవించాను. దేశంలోని కోట్ల ముస్లింలు ఇటువంటి పాశవిక దాడికి తీవ్రంగా నాలాగే బాధ పడ్డారు. మతం అడిగి ఇలాంటి దాడి చేశారన్న వార్త వారిని వేదనలో, విషాదంలో ముంచెత్తింది. ఈ తీవ్ర ఘటన తాలూకు విషాదాన్ని అనుభవించాలా, లేకుంటే తమకు ఏ సంబంధమూ లేకపోయినా జరిగే విద్వేష ప్రచారానికి కలత పడాలా అనే ఆందోళనలో వారు తల్లడిల్లారు. అయితే ఏవరైతే చావు నోటి వరకూ వెళ్లి వచ్చారో వారే ఈ పరిస్థితిని కుదుట పరచగలిగారు. మానవీయత ఉన్న కశ్మీరీలు తమ ప్రాణాలకు వారి ప్రాణాలను ఎలా అడ్డు పెట్టి కాపాడారో చెప్పిన కథనాలు దేశ ప్రజలకూ, ముఖ్యంగా ముస్లింలకూ ఊరటనిచ్చాయి.

కశ్మీర్ విషయంలో భారత్%-%పాకిస్తాన్‌ల మధ్య చాలా కాలంగా సాగుతున్న వైరం లెక్కలేనంత మందిని బలిదీసుకున్నా గత దాడులన్నీ సైన్యంపై జరిగితే, ఈసారి పర్యాటకులపై హిందూ మతం పేరిట జరిగింది. ఈ దాడి వెనుక ఉగ్రవాదుల ప్రధాన ఉద్దేశం దేశాన్ని సంక్షోభంలోకి నెట్టడం, కశ్మీర్‌ను ప్రపంచ దృష్టికి తీసుకురావడం. ఈ ఉగ్రచర్యకు పాల్పడినవారు, వారికి ఆర్థిక సాయం అందించినవారు, స్పాన్సర్లు.. పహల్‌గామ్ అమాయకుల ప్రాణాలను బలిదీసుకోవడంలో పాత్ర పోషించినవారే. వారందరినీ ఈ దాడికి జవాబుదారీగా చేసి, న్యాయస్థానం ఎదుట నిలబెట్టాలి.

మతం అడగడం సిగ్గుచేటు

ప్రపంచంలోని ఏ మతగ్రంథం కూడా ప్రజలను చంపమని చెప్పలేదు. ఈ ఉగ్రదాడిలో బాధితుడి మతాన్ని అడగడం, అతను హిందువా, ముస్లిమా అని గుర్తించడానికి కల్మా పఠించమనడం సిగ్గుచేటు. శాంతిని కోరే భారతీయ ముస్లింలు ఇలాంటి నీచత్వాన్ని ఏ మాత్రం హర్షించరు. నిజమైన మానవుడంటే ప్రాణాలను కాపాడేవాడే కానీ ప్రాణాలను తీసేవాడు కాదు. ఖురాన్ లోని సూరహ్ అల్%-%మాయిదా వచనం 5:32 'ఒక అమాయకుడిని చంపేవాడు మొత్తం మానవాళిని చంపినట్లే' అని చెబుతుంది. ఈ సూరహ్ కరుణ, సానుభూతి, బలహీనుల రక్షణను ప్రోత్సహిస్తుంది. తాను ముస్లిం అని చెప్పుకొనే వ్యక్తి ఈ భూమిపై ఏ మానవుడినీ చంపడు. భారతదేశ ప్రజలు కోరుకునేది మత విద్వేషాలు కాదు. భారతదేశం ప్రపంచంలోని అన్ని దేశాల శరణార్థులను స్వీకరించిందే తప్ప, ఈ దేశం నుండి ఏ వ్యక్తిని ఇతర ప్రాంతాలకు శరణార్థిగా పంపలేదు. అదే ఈ దేశానికున్న ఘనత. ఇది గొప్ప ఆధ్యాత్మిక ప్రేమగల దేశం. ప్రపంచంలోని ఇతర దేశాల్లో నివసిస్తున్న ముస్లింలతో పోలిస్తే భారతదేశంలో ముస్లింలకు అత్యున్నత గౌరవం, రక్షణ దొరుకుతున్నాయి. ఉగ్రవాదంపై పోరాటంలో ఇక్కడి ముస్లింల పాత్ర ఇప్పుడు కీలకంగా మారింది. ఇప్పుడు మనం ఏం చేయాలి? ఏ మతాన్నీ కలవరపెట్టకుండా, ద్వేషించకుండా నిరసనలు, ప్రదర్శనలు నిర్వహించవచ్చు. రాజకీయ నాయకుల ప్రసంగాలు, మీడియా వ్యాఖ్యలను ఒక తటస్థ స్థితికి తేవాలి. సమస్యకు పరిష్కారం వెతకాలి. అన్ని మతాల ఆధ్యాత్మిక నాయకులు, సాధువులు, ముస్లిం, హిందూ మతాధికారులు, అన్ని మత పాఠశాలలు, ఇతర విద్యాసంస్థల అధిపతులు, ఉపాధ్యాయులు ఇందులో భాగం కావాలి. అన్ని మతాల ప్రేమించడం ద్వారా ప్రజల్లో ఐక్యత, ఉమ్మడి విలువలను తీసుకురావాలి. ప్రభుత్వాన్నో, ఫలానా రాజకీయ పార్టీనో విమర్శించి చేతులు దులుపుకోకుండా ఉగ్రవాదాన్ని బలంగా ఎదుర్కోవడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడమే ఇప్పుడు మన ముందున్న బాధ్యత. దేశం ఇలాంటి విపత్కర పరిస్థితి ఎదుర్కొంటున్న సమయంలో మీడియా దేశంలోని భిన్నవర్గాలను బలోపేతం చేయాలి. అంతేకానీ రాజకీయ పార్టీలు, మతాల పేరుతో వర్గాలను విభజించకూడదు. ముస్లింల వల్లే తాము బతికి ఉన్నామని చెప్పిన బాధితుల కుటుంబాల మాటలను మీడియా కూడా ప్లే చేయాలి. దురదృష్టవశాత్తు కొన్ని మీడియా సంస్థలు ఇలా చేయడం లేదు. పౌర హక్కులు, మానవ హక్కుల కార్యకర్తల్లాగే ఇప్పుడు మతస్వేచ్ఛ కార్యకర్తలు అవసరం. మత విద్వేషాన్ని ఆపేందుకు వారి తోడ్పాటు కావాలి.

భారత్%-%పాక్ అణుశక్తిని కలిగి ఉన్న దేశాలు. ఒకసారి యుద్ధం మొదలైందంటే ఇది ఎక్కడ ముగుస్తుందో తెలియదు. అందుకే యుద్ధకాంక్షను ఆపి, శాంతి వైపు చర్చలు జరపాలి. స్నేహపూర్వక దేశాలతో కూర్చుని ఈ సమస్యను పరిష్కరించాలి. యుద్ధమనేది అంతిమ పరిష్కారం. ఉగ్రదాడిలో అమాయకులు తమ ప్రాణాలు కోల్పోయారు. ఆ అమరవీరులకు వందనం చేద్దాం. భారతం చెప్పిందే మన సందేశం. కౌరవులు, పాండవుల మధ్య ఏ ఫిర్యాదులైనా ఉండొచ్చు... బయటి శత్రువుకు మేము నూటా ఐదుగురం అన్నాడు ధర్మరాజు. బయట శత్రువు కన్నెత్తి చూస్తే ఈ దేశంలోని అన్ని మతాల వారు ఐక్యమై సింహాల్లా గర్జించగలరని చాటడమే ఇప్పుడు కావలసింది.

# మరో మహమ్మారిని ఎదుర్కొనేలా...

కోవిడ్ వంటి మహమ్మారిని మరింత సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు సిద్ధమయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నేతృత్వంలో ఏప్రిల్ 16న ఈ మేరకు 'ద పాండెమిక్ ట్రీటీ' ఒప్పందం కుదిరింది. డబ్ల్యూహెచ్ఓ నేతృత్వంలో కుదిరిన రెండో అంతర్జాతీయ ప్రజారోగ్య ఒప్పందం ఇది. 2003లో 'ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ టొబాకో కంట్రోల్' చర్చల్లో నేను భారత్‌కు ప్రాతినిధ్యం వహించాను. పొగాకు నియంత్రణకు సంబంధించిన ఈ ఒప్పందాన్ని అమెరికా, జపాన్ , అర్జెంటీనా వ్యతిరే కించినా, యూరోపియన్ యూనియన్ తటపటాయించినా చివరకు వాణిజ్య ప్రయోజనాల కంటే ప్రజారోగ్యమే ముఖ్యమని గుర్తించారు.



'ద పాండెమిక్ ట్రీటీ' విషయంలోనూ వాణిజ్య ప్రయోజనాలు కొందరి ప్రాధాన్యంగా ఉండింది. ఫలితంగా ఈ ఒప్పందంపై నాలు గేళ్లుగా చర్చలు, వాద ప్రతివాదాలూ నడిచాయి. కోవిడ్ వంటి మహ మ్మారి విషయంలో ఎదురైన వైఫల్యాలను మాత్రం ప్రపంచ దేశా లన్నీ గుర్తించాయి. విపత్కర పరిస్థితుల్లో దేశాల మధ్య మరింత సమ న్వయం, సహకారం అవసరమనీ, వట్టిమాటలు, సంఘీభావాలతో ప్రయోజనం తక్కువేననీ అర్థం చేసుకుని అందుకు తగ్గట్టుగా ఒక ఒప్పందం అవసరాన్ని కూడా గుర్తించాయి. వాస్తవానికి ఈఒప్పందం గత ఏడాదే అమల్లోకి రావాల్సింది. ఒప్పంద ప్రతిలోని భాష విషయంలో కొన్ని దేశాలు విభేదించడంతో ఈ ఏడాదికి పొడిగించాల్సి వచ్చింది.

### ధనిక దేశాల మొండిపట్టు

'ద పాండెమిక్ ట్రీటీ' ఏడాది క్రితమే కుదరకపోవడానికి రెండు ప్రధానమైన అంశాలు కారణం. ప్రపంచం మొత్తానికి టీకాలు,మందులు, టెక్నాలజీలు అందరికీ సమానంగా అందుబాటులో ఉండేలా హామీ పొందడం ఒకటైతే... ప్రమాదకరమైన సూక్ష్మజీవులను మొట్టమొదట గుర్తించిన దేశం దాన్ని ఇతర దేశాలతో పంచుకోవడం (టీకా, మందులపై ప్రయోగాలు, నిర్ధారణ పరీక్షల అభివృద్ధి వంటి వాటికోసం) రెండో విషయం. ధనిక దేశాలు తమ ఫార్మా కంపెనీల ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఈ విషయాలపై పేటెంట్ హక్కులను రక్షించుకునే ప్రయత్నం చేశాయి.

అదే సమయంలో తమకు టీకాలు, మందులు, టెక్నాలజీలు అందుబాటు ధరల్లోఉండేలా చూడాలని పేద, మధ్యస్థాయి దేశాలు పట్టుబట్టాయి. హాని కారక సూక్ష్మజీవులను ఇతర దేశాలతో పంచుకుంటున్నందుకు, క్లినికల్ ట్రయల్స్ ద్వారా తమ జనాభాల్లో టీకా, మందులను ప్రయో గించి చూస్తున్నందుకు తమకు ఈ వెసలుబాటు కల్పించాలని కోరాయి. ఈ వైరుధ్యం కారణంగా చర్చలు దీర్ఘకాలం కొనసాగాయి.

ఒప్పందంలోని పదాలను కూడా అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో మార్చాల్సి వచ్చింది. చివరకు ఈ 2 వివాదాస్పద అంశాలను కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ సమావేశాల్లో చర్చలు కొనసాగించాలని నిర్ణ యించారు. వరల్డ్ హెల్త్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ ట్రీటీని ప్రవేశ పెట్టిన తరువాత ఇది అమల్లోకి వస్తుంది. ఫార్మా కంపెనీల ప్రయోజనాలను కాపాడేందుకు ధనిక దేశాలు ఎంత మూర?ంగా బేరాలాడాయి అంటే... సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకునే విషయంలో 'పరస్పర అంగీకారం ఆధారంగా' అన్న వాక్యాన్ని 'స్వచ్ఛంద పరస్పర అంగీకారం' అని మార్చేంత వరకూ ఒప్పుకోలేదు.

### సానుకూలతలు

కోవిడ్ సమయంలో ధనిక దేశాలు టీకాలను నిల్వ చేసుకున్న దాఖలాలు ఇంకా తాజాగానే ఉన్నాయి. టీకాలు అందుబాటులో లేని చోట్ల కోవిడ్ వైరస్ వేగంగా రూపాంతరం చెందిన విషయమూ తెలిసిందే. ఒక్క విషయమైతే స్పష్టం. ద పాండెమిక్ ట్రీటీ విషయంలో ఎన్ని భేదాభిప్రాయాలు ఉన్నా 193 దేశాలు కొన్ని కీలకఅంశాల విషయంలోనైతే ఏకాభిప్రాయానికి వచ్చాయి. కోవిడ్ వంటి మహమ్మారులు ప్రబలుతున్న సమయంలో సమాచారాన్ని వేగంగా, తగిన సమయంలో పంచుకోవాలన్నది వీటిల్లో ఒకటి.

అలాగే టీకాలు, మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షల తయారీదారులు తమ ఉత్పత్తిలో కనీసం 20 శాతాన్ని అందుబాటు ధరల్లో డబ్ల్యూహెచ్ఓకు అందించాలన్నది రెండోది. వ్యాధిని సమర్థంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడం మూడోది. మాస్కులు, పీపీఐ కిట్ల వంటి వాటి సరఫరా, లభ్యతల విషయంలో డబ్ల్యూహెచ్ఓకు పర్యవేక్షణ అధికారం దక్కడం ఒక విశేషం.

ఈ ఒప్పందం కోవిడ్ లాంటి మహమ్మారుల నివారణపై కూడా దృష్టి పెడుతోంది. వన్ హెల్త్ పద్ధతిని అనుసరించాలని సూచిస్తోంది. భౌగోళికంగా వేర్వేరు ప్రాంతాల్లో పరిశోధనలు చేపట్టాలనీ, ప్రమాద కర సూక్ష్మజీవులు పరిశోధనలకు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలనీ, మందులు, ఇతర ఆరోగ్య సంబంధిత ఉత్పత్తుల తయారీకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవాలనీ కూడా ఈ ఒప్పందం ప్రస్తావిస్తోంది.

అంతేకాకుండా... అంతర్జాతీయ స్థాయిలో వేర్వేరు రంగాలకు చెందిన నిపుణులను అరోగ్య అత్యవసర పరిస్థితులకు దీటుగా స్పందించేలా సిద్ధం చేయాలని, ఈ కార్యకలా పాలకు అవసరమైన ఆర్థిక వనరుల సమన్వయానికి, ఆరోగ్య వ్యవస్థ లను బలోపేతం చేసేందుకూ, అంతర్జాతీయంగా సప్లై చెయిన్, లాజి స్టిక్స్ నెట్‌వర్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది.

ప్రజారోగ్యం విషయంలో దేశాలకు ఉన్న సార్వభౌమ అధికారా లను గుర్తించే ఈ ఒప్పందం, అందులోని అంశాలు ఏ రకంగానూ డబ్ల్యూహెచ్ఓ ఇస్తున్న ఆదేశాలుగా భావించరాదని స్పష్టం చేస్తోంది. దేశీ విధానాలు, కార్యక్రమాలను మార్చుకోవాల్సిన అవసరమూ లేదని తెలిపింది. అంటే ప్రయాణీకుల నిలిపివేత, టీకాలు తప్పనిసరి చేయడం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపట్టడం వంటివి.

### నిపుణుల ఆమోదం...

ఈ ఒప్పందంపై ఏకాభిప్రాయం కుదరడంపై అంతర్జాతీయ నిపుణులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్య చట్టాల విషయంలో నిపుణుడైన అమెరికా న్యాయవాది లారెన్స్ గోస్టిన్‌దృష్టిలో ఈ ఒప్పందం ఒక ఘన విజయం. ఈ ఒప్పందంపై విమర్శకులు కూడా లేకపోలేదు. అమెరికా అధ్యక్షుడిగా బైడెన్‌ఉండగా... రిపబ్లికన్ పార్టీ నేతలు, ఒక వర్గం మీడియా వ్యాఖ్యాతలు అమెరికా ఈ చర్చల్లో పాల్గొనడాన్నే తప్పుపట్టారు. డబ్ల్యూహెచ్ఓ అమెరికా సార్వభౌమత్వంలో జోక్యం చేసుకుంటోందని ఆరోపిస్తూ ముసాయిదా ఒప్పందాన్ని తిరస్కరించారు. వాణిజ్యం, పర్యాటకరంగాలపై దీని ప్రభావంపై ఆందోళన వ్యక్తం చేశారు. డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ప్రభుత్వంగా మారే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత డబ్ల్యూహెచ్ఓ నుంచిట్రంప్ వైదొలగడంతో ఈ ఒప్పందంపై చర్చలు వేగవంత మయ్యాయి. ఇచ్చిపుచ్చుకునే ధోరణితో సాగాయని కూడా చెప్పాలి.

ఇక్కడ ఒక కీలకమైన విషయం గురించి చెప్పుకోవాలి. ఒప్పందాన్ని ఆమోదించిన దేశాల జాబితాలో అమెరికా లేకపోవడం హానికారక సూక్ష్మజీవులపై ప్రపంచవ్యాప్త నిఘా అన్న అంశాన్ని బలహీన పరిచేదే. సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి కూడా ఎంతవరకూ సాధ్యమవుతుందన్నది చూడాలి. కాబట్టి ఆ యా దేశాల స్థాయిలో వనరుల నిర్మాణం, ప్రాంతీయ స్థాయిలో సహకారం వంటి ఇతర మార్గాలను అన్వేషించాల్సి ఉంటుంది. అంతర్జాతీయ స్థాయి సవాళ్లకు అంతే స్థాయి స్పందన కూడా అవసరమవుతుంది. పాండె మిక్ ట్రీటీ ఈ దిశగా వెళ్లేందుకు తగిన చోదక శక్తిని ఇస్తోంది!

## ఉగ్రవాదం మానవాళికి
# అతిపెద్ద ముప్పు

సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని మోడీ పునరుద్ఘాటించారు.

**అంగోలా అధ్యక్షుడితో మోడీ భేటీ**

ప్రధాని నరేంద్రమోడీ శనివారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో అంగోలా అధ్యక్షుడు జీవో మాన్యుయెల్ గొన్‌కాల్వ్ లౌరెంకోతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీలు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారత్- అంగోలాల ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించకున్నారని విదేశాంగ మంత్రి జై శంకర్ తెలిపారు. ఇరు దేశాధినేతల భేటీ ద్వారా అంగోలా- భారత్‌ల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడమే కాకుండా.. భారత్- ఆఫ్రికా సంబంధాలను కూడా బలోపేతం చేస్తుందని జైశంకర్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# పునఃప్రారంభం

పునఃప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్ విభాగం, సాంకేతిక బృందం, ప్రోటోకాల్ మరియు వ్యవస్థాపనా బాధ్యతలు నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. ప్రజల సహకారంతో, కేంద్ర మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి, మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం అని తెలుపుతూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఇది కేంద్రబిందువుగా మారుతుంది, మరియు అమరావతి రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# అన్నం పెట్టే రైతులకు.. సున్నమా?

కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారని మండిపడ్డారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశామని తెలిపారు. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వైయస్ జగన్ ఎక్స్ వేదికగా ఎండగట్టారు.

**'ఎక్స్' వేదికగా వైయస్ జగన్..**

చంద్రబాబు గారూ%ౌ% కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా? మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? చంద్రబాబు గారూ%ౌ%, మిర్చి విషయంలోకూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా? ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాభాలో 60శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారితీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? వెంటనే ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలని, కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి%-% అని వైయస్ జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఈ నెల 7న గుంటూరులో సీఎం
# చంద్రబాబు పర్యటన !

ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 7వ తేదీన శంకుసఫాన చేయనున్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో ఈ శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.98 కోట్లు మంజూరు చేశారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఓవర్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని తలపెట్టారు.

# కూటమి ప్రభుత్వంతోనే గిరిజనులకు మేలు

## పెదలబుడు సర్పంచ్ దాసుబాబు



అరకులోయ మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కూటమి ప్రభుత్వం తోనే గిరిజనులకు మేలు జరుగుతుందని పెదలబుడు సర్పంచ్ పి దాస్ బాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పెదలబుడు పంచాయతీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి రాజకీయ ఆటలో నిరుద్యోగ యువత పావులుగా మారొద్దని చెప్పారు. ఆదివాసి గిరిజన యువత ఆ ధైర్యపడొద్దని చెప్పారు. ఎవరి మాటలు విని నమ్మి మోసపోవద్దు అన్నారు. జీవో నెంబర్ 3ను పూర్తిగా నిర్వీర్యం చేసి, ఆ జీవో ను చంపేసింది వైసీపీ ప్రభుత్వమే అని చెప్పారు. వైసిపి ప్రభుత్వం హయంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా తీయని వారి మాటలు నమ్మొద్దు అన్నారు.జీవో నెంబర్ 3కి ప్రత్యామ్నాయ జీవోని తీసుకువస్తామనే మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.గిరిజన నిరుద్యోగులకు అన్ని విధాల సహాయంగా కూటమి ప్రభుత్వం ఉంటుందని చెప్పారు.

# పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో..

# భారత నేవీ 'త్రిశూల శక్తి'



**పహల్గాం : పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో భారత నౌకాదళం సముద్రంలో గస్తీ కాస్తున్న చిత్రాన్ని షేర్ చేసింది. అందులో ఒక నౌక, జలాంతర్గామి, హెలికాప్టర్ దర్శనమిచ్చాయి. అవి.. ఐఎన్ఎస్ కోల్‌కతా, ధ్రువ్ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్, స్కార్పీన్ తరగతికి చెందిన జలాంతర్గామి.**

"భారత నేవీ త్రిశూల శక్తి.. సముద్రం పైన.. కింద.. అలల మీదుగా" అని అర్థం వచ్చేలా ఆ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. '%ూాఅవ్అఎవ ూాఅఎష్ట్రవతీవ ూాఅఎష్ట్రశీష%' అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించింది. ధ్రువ్ హెలికాప్టర్ కార్యకలాపాలను కొన్నినెలల క్రితం నిలిపిశారు. దీన్నిబట్టి చూస్తే.. ఇది పాతచిత్రం కావొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఇది నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. ఉగ్ర ఘటన తర్వాత నుంచి భారత సైన్యం శక్తి సామర్థ్యాలను చాటిచెప్పే వీడియోలను సామాజిక మాధ్యమాల్లో అధికారులు షేర్ చేస్తున్న సంగతి తెలిసిందే.

ఇదిలాఉంటే.. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక "ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. ఇక ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వాటిలో సింధూజలాల ఒప్పందం అమలు నిలిపివేత కూడా ఒకటి. ఇక, కొన్ని నెలల క్రితం నిలిపివేసిన అధునాతన తేలికపాటి హెలికాప్టర్ ధ్రువ్ కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు ఇటీవల ప్రభుత్వం అనుమతిచ్చింది. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో వాటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ.. నౌకాదళంలో ఉన్న ఈ హెలికాప్టర్లకు మాత్రం అనుమతివ్వలేదని తెలిసింది. అత్యంత అధునాతనమైన స్కార్పీన్ తరగతి జలాంతర్గాములు భారత నౌకాదళంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఇవి శత్రు యుద్ధనౌకలు, జలాంతర్గాముల వేట, నిఘా సమాచార సేకరణ, సాగరజలాల్లో మందుపాతరలు అమర్చడం, నిర్దిష్ట ప్రాంతంలో ప్రత్యర్థుల కదలికలపై కన్నేసి ఉంచడం వంటి కార్యకలాపాలు సాగించగలవు. ఫ్రాన్స్ తోడ్పాటుతో నిర్మించిన ఈ జలాంతర్గాములకు శత్రువుల నిఘా సాధనాలకు దొరకని రీతిలో అద్భుతమైన స్టెల్త్ లక్షణాలు ఉన్నాయి.

# తెలుగు భాషతో ప్రజల హృదయాల్లో స్థానం..

## కేంద్రమంత్రి పెమ్మసాని



అమరావతి మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలుగు భాషలోని మాధుర్యం ఇతర భాషల్లో తక్కువని కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 2026లో నిర్వహించనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల ప్రచార పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. తాను ప్రజల్లోకి చొచ్చుకెళ్లేందుకు, వారి హృదయాల్లో స్థానం పొందేందుకు తెలుగు భాష చక్కటి మాధ్యమంగా పనిచేసిందని తెలిపారు. తెలుగు మహా సభలకు ఉపరాష్ట్రపతిని ఆహ్వానించాలన్న నిర్వాహకుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగువారి సాహితీ, సాంస్కృతిక, చారిత్రక వైభవాన్ని చాటిచెప్పేలా నిర్వహిస్తామని సారస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ చెప్పారు.

# పాక్‌కు మరో షాక్..

## ఆ దేశం నుంచి దిగుమతులపై నిషేధం




**దిల్లీ:** పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న న్యూదిల్లీ తాజాగా మరో గట్టి షాకిచ్చింది. ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విధించింది. ఈమేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది.

"పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి" అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక, 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

# ఉగ్రవాదులు, వారి మద్దతుదారులపై కఠిన చర్యలు

## పహల్గాం దాడిపై మోదీ వ్యాఖ్యలు



**దిల్లీ: ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు.**

"ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. "పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా" అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

# కుల గణనకు కేంద్రం ఓకే..

## ప్రధానికి లేఖ రాసిన తేజస్వీ యాదవ్





**పట్నా: వచ్చే జనాభా లెక్కల్లోనే కులగణనను చేర్చుతామని కేంద్రం చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నట్లు రాష్ట్రీయ జనతా దళ్ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు.**

ఇది మన దేశం సమానత్వం వైపు సాగే ప్రయాణంలో ఒక మార్పును తీసుకొచ్చే క్షణమని అందులో పేర్కొన్నారు. కులగణన కేవలం డేటా కాదని, అనేక మంది ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని రాసుకొచ్చారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. కులగణన ఎప్పటికీ ముగిసిపోదని.. ఇది సామాజిక న్యాయం వైపు చేసే సుదీర్ఘ ప్రయాణంలో మొదటి అడుగు మాత్రమేనని అభిప్రాయం వ్యక్తంచేశారు. కులగణన నిర్వహించిన అనంతరం ఆ డేటాను వ్యవస్థాగత సంస్కరణలు చేయడానికి ఉపయోగిస్తారా లేదా మునుపటి కమిషన్‌ల నివేదికల మాదిరిగానే ఉంచేస్తారా అని ప్రధానిని ప్రశ్నించారు.

జనాభా లెక్కలు, కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వానికి బిహార్ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్నోఏళ్లుగా ప్రతిపక్షాలు చేస్తున్న కులగణన డిమాండ్లను ఎన్డీఏ ప్రభుత్వం పట్టించుకోకుండా.. దేశ ప్రజల్లో విభజనలు చేయడం సరైన చర్య కాదని పేర్కొందన్నారు. బిహార్ కుల సర్వే చేపట్టినప్పుడు కూడా పదేపదే దానిని అడ్డుకుందని గుర్తు చేశారు. ఆలస్యంగా అయినా కేంద్రం సరైన నిర్ణయం తీసుకుందని అన్నారు. దీనివల్ల సమాజంలో చాలాకాలంగా అణచివేతకు గురవుతున్న ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. జనాభా గణన డేటా సామాజిక రక్షణ, రిజర్వేషన్ విధానాల సమగ్ర సమీక్షకు ఉపయోగపడేలా ఉండాలని తేజస్వీ అన్నారు. అదేవిధంగా రిజర్వేషన్లపై ఉన్న ఏకపక్ష పరిమితిని కూడా పునఃపరిశీలించాలని కేంద్రాన్ని కోరారు.






తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
ఆదివారం 04 మే 2025

# పేదల పాలిట దైవం ముఖ్యమంత్రి చంద్రబాబు

## - ఎమ్మెల్యే సత్యానందరావు- రూ. 18.44 లక్షల సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ





**రావులపాలెం, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల పాలిట దైవం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు..రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేసారు. 25 మంది లబ్ధిదారులకు రూ.18,44,428 విలువైన చెక్కులు పంపిణీ చేసినట్టు సత్యానందరావు తెలిపారు.చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే సత్యానందరావు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తపేటలో త్వరలో అన్న క్యాంటిన్ ఏర్పాటు

## - ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పేదలకు ఐదు రూపాయలకే భోజనం అందించే లక్ష్యంతో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం కొత్తపేటలో నూతనంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. కొత్తపేట గ్రామ పంచాయితీ పరిధిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని రైతు బజార్ ప్రక్కన ఉన్న సత్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధం చేయాలని నిర్ణయించామని, అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన కుసుమ భవ్యశ్రీ దుర్గను సత్కరించిన దళిత చైతన్య వేదిక



**మలికిపురం, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పదోవ తరగతి పబ్లిక్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన కుసుమ భవ్యశ్రీ దుర్గను దళిత చైతన్య వేదిక నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలం కూనవరం గ్రామానికి చెందిన కుసుమ భవ్య శ్రీదుర్గ కూనవరం ప్రభుత్వ హైస్కూల్ నుండి 600 మార్కులకు గాను 579 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలవడం పట్ల దళిత చైతన్య వేదిక నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. 579 మార్కులు సాధించిన కుసుమ భవ్యశ్రీ దుర్గను దళిత చైతన్య వేదిక నాయకులు ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువా,జ్ఞాపికలతో శనివారం కూనవరం గ్రామంలో సత్కరించారు.కుసుమ భవ్య శ్రీదుర్గ భవిష్యత్ లో ఉన్నత విద్యలను అభ్యసించి,ఉన్నత స్థానాలకు చేరుకోవాలని దళిత చైతన్య వేదిక నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ,మట్టా సురేష్ కుమార్,నల్లి నాగబాబు,చిలకపాటి శ్రీధర్,చింతా శ్రీనివాస్,మోకా సురేష్,చెల్లింగి శ్రీనాథ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాశంసంస్థలపై ఒత్తిడి తగదు

**మలికిపురం, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కూటమి ప్రభుత్వంలో ప్రైవేట్ విద్యాశంస్థలు తీవ్ర ఒత్తిడికి గురివుతున్నాయని,గత ప్రభుత్వ విధానల కంటే ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపట్ల కరెస్పాండంట్లు తీవ్ర ఒత్తిడికి గురివుతున్నారని కోనసీమ జిల్లా అపుస్మా ప్రెసిడెంట్ ఎస్.వి.రమణారావు అన్నారు.మలికిపురం మండలం లక్కవరం లోని స్థానిక ప్రగతి స్కూల్ లో నిర్వహించిన రాజోలు డివిజన్ అపుస్మా కార్యనిర్వహక కమిటీ సమావేశములో ఆయన ఆవేదన వెలిబుచ్చారు.గత 6నెలలుగా ఏదో ఒక జి.ఓ. తో ఇబ్బందులు పెడుతున్నారన్నారు.ప్రైవేట్ స్కూల్స్ కి రికగ్నిషన్ సమయములో అందించిన ఫారం -1 ని ఇప్పుడు బయటకు తీసి దానిలో మార్పులు చేసి మరల సబ్మిట్ చేయమంటున్నారన్నారు.ప్రైవేట్ స్కూల్ లో పనిచేస్తున్న టీచర్ల జీతల వివరాలు ఆన్లైన చేయమనడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు.ప్రభుత్వములో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జీతల వివరాలు ప్రభుత్వం ఆన్లైన చేయగలదా అని ఆయన ప్రశ్నించారు.అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపినాథ్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఖరి కార్పొరేట్ విద్యాశంస్థలకు అనుకూలంగా ఉందని,బడ్జెట్ స్కూల్స్ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.జిల్లా సెక్రటరీ అయ్యప్పనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా చేపట్టిన నిరుద్యోగ సర్వే లో నిరుద్యోగుల శాతం తగ్గించదానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమని,ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న నిరుద్యోగులను ఉద్యోగులుగా చూపించాలనే ప్రయత్నంలో భాగమే ఈ ఫారం -1 రీ షెడ్యూలు నిర్ణయమని ఆయన అన్నారు.ఫారం -1 లో మేము కోరిన పాయింట్స్ తొలగించి,ఆర్థిక పరమైన విషయాలలో వెసులు బాటు కల్పించి నట్లు అయితే మేమందరం అంగీకారంగా ఉన్నామని రాజోలు డివిజన్ అధ్యక్షులు రత్నరాజు పేర్కొన్నారు.ఈ నెల 7వతేదీన విజయవాడ లో జరగభోయే ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ మీటింగులో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు.ఈ సమావేశములో డివిజన్ సెక్రటరీ చిన్నా,జిల్లా ఎగ్జిక్యూటివ్ రాఘువేంద్ర నాయుడు,సూరిబాబు,వివేకానంద ప్రసాద్,జిల్లా ట్రెజరర్ నూలు శ్రీనివాస్,ఆదిత్య సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.

## వట్లూరు గురుకుల పాఠశాలలో ముగిసిన శిక్షణా కార్యక్రమం

**ఏలూరు, మే 03,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ సంయుక్తంగా వట్లూరు గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ రెండవ దశ శిక్షణా కార్యక్రమం నేటితో ముగిసింది. ఏలూరు జిల్లాలోని వట్లూరులో,మే నెల ఒకటవ తారీఖు నుండి మూడవ తారీఖు వరకు మూడు రోజులు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమం కు పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాలలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు హాజరయ్యారు. శిక్షణా కార్యక్రమాలు బోధనను మరింత బలోపేతం చేస్తాయని వట్లూరు కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ నుండి . నందన్ కుమార్ , ఐ. ప్రేమ లీలా కుమారి ,ఏలూరు జిల్లా డి.సి.ఓ .ఉమా కుమారి , కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి , ఉపాధ్యాయులు పాల్గొన్నార

## ఎన్ టి ఆర్ పై కవితా సంకలనం తీసుకురావడం అభిందనీయం



**సఖినేటిపల్లి: మే 03,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగు కీర్తి శిఖరం నందమూరి తారకరామారావు పై కత్తిమండ ప్రతాప్ సంపాదకత్వంలో కవితా సంకలనం తీసుకురావడం అభినందనీయమని అవనిగడ్డ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ కొనియాడారు. ఈ సందర్భంగా ప్రతాప్ ను ఘనంగా సత్కరించారు. విజయవాడ హొటల్ ఐలాపురం హాల్ లో జరిగిన ఎన్ టి ఆర్ వజ్రోత్సవ వేడుకల్లో ప్రతాప్ ను సన్మానించారు. 200 కవులతో ఎన్టీఆర్ పై కత్తిమండ ప్రతాప్ ప్రత్యేక కవితా సంకలనాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా ప్రతాప్ సాహిత్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిక నర్సీపల్లి,ఏపి ఎన్ ఆర్ టి మాజీ డైరెక్టర్ చప్పిడి రాజశేఖర్, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాజేష్, అద్దంకి రాజా తదితరులు పాల్గొన్నారు

# బెంగళూరు ప్యాలెస్ జగన్‌కు రాష్ట్రం గురించి ఏమి తెలుసు

## -ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తున్నాం-మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, మే 3 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఐదేళ్ళ వైసీపీ పాలనలో పండించిన పంటలకు మద్దతు ధర కల్పించకుండా వారి కష్టం నుంచి కూడా కమీషన్లు తీసుకున్న నీచ చరిత్ర వైసీపీ నేతలది అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. మట్టిని దైవంగా, పైరుని ప్రాణంగా భావించే రైతన్న గత ఐదేళ్ళలో వైసీపీ నేతల చర్యలతో ఒక్క రోజు కూడా సంతోషంగా ఉన్న దాఖలాలు లేవని ఆయన గుర్తు చేశారు. శనివారం నాడు ఈ మేరకు అచ్చెన్నాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. "ఆరుగాలం శ్రమించి రైతు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలన్నా వైసీపీ నేతలకు జే ట్యాక్స్ కట్టాల్సిన పరిస్థితి నాడు ఉండేది. నేడు పంటలను నేరుగా అమ్ముకోవడంతో పాటు 24 గంటల్లోపు చెల్లింపులు చేస్తూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. మార్కెట్ లో ధర తక్కువ ఉన్న పంటలకు మార్క్ ఫెడ్ ద్వారా, ఇతర శాఖల ద్వారా కొనుగోలు చేస్తూ రైతుల్ని ఆదుకుంటున్న విషయం ఒకసారి ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి చూస్తే తెలుస్తుంది" అని ఆయన హితవు పలికారు."మిర్చికి ఎంఐపి ధర రూ.11,781 ఉంటే ప్రస్తుత మార్కెట్ లో ధర రూ.13,300 పలుకుతుంది. అంటే అంతకన్నా తక్కువ ఇచ్చి రైతులను రోడ్డున పడవేయ్యాలన్నది వైసీపీ కుట్ర? ప్రత్తికి రూ. 7,121 ఎంఎస్ పీ ఉంటే మార్కెట్ లో రూ. 8 వేల వరకు ఉంది, శెనగ రూ.5,650 ఎంఎస్పీ ధర ఉంటే మార్కెట్ లో 5,661 నుంచి 6,249 పలుకుతోంది. అంటే వీటిని ఎంఎస్ పీకి కొని రైతులకు అన్యాయం చేయమంటావా జగన్" అని నిలదీశారు. "మార్కెట్ లో ధరలు పడిపోతే మేము నీలా పబ్జీ ఆడుతూ కూర్చోలేదు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని రైతులను ఆదుకుంటున్నాం. కందులు రూ.6,500కు ధర పడిపోతే రూ.7,550 చొప్పున 55 వేలకు పైగా మెట్రిక్ టన్నులు, మినుములు రూ.6,300 మార్కెట్ ధర ఉండగా రూ.7,400 ధర చొప్పున 18.02 మెట్రిక్ టన్నులు, పెసలు 7,800 మార్కెట్ లో ధర ఉంటే 8,682 చొప్పున 5,476 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం. ఇవేమీ మీ కంటికి కనిపించడం లేదా?" అని అచ్చెన్నాయుడు నిలదీశారు. ఇంకా కొనడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు."టమాటాకు కనీస మద్దతు ధర లేకపోయినప్పటికీ రైతులను ఆదుకోవడం కోసం ధర తగ్గినప్పుడల్లా రైతు బజార్ల ద్వారా విక్రయించి రైతులకు అండగా నిలబడుతున్నాం. పత్తిని సీసీఐ ద్వారా 14 వందల కోట్ల రూపాయిల విలువైన పంటను కొనుగోలు చేశాం. పొగాకు బోర్డు ద్వారా పొగాకు ధరలను ఎప్పటికప్పుడు పరిశీలించి పొగాకు రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నాం. బోర్డు వారితో సంప్రదింపులు జరిపి 20 కి.మీ మేరా రవాణా ఖర్చులు కూడా భరించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. రైతులు సంతోషంగా ఉండడం ఇష్టం లేకే బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. 3 వేల కోట్లు ధర స్థిరీకరణ నిధి పెడ్తానని వైసీపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చి గత ఐదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.1525 కోట్లు మాత్రమే. కూటమి ప్రభుత్వం ఈ పదినెలల కాలంలో రూ.6వేల కోట్ల రూపాయల మేర ధరల స్థిరీకరణ కింద ఖర్చు చేయడం జరిగింది. ఇప్పటికీ, ఎప్పటికీ రైతు ద్రోహిగా జగన్ నిలిచిపోతారు" అని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# కబడ్డీ...కబడ్డీ

**- అట్టహాసంగా 12 వ అంతర్ జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలు ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే పంతం**





**కాకినాడ రూరల్, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్, కాకినాడ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సౌజన్యంతో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం సూర్యాపేట వద్ద ఉన్న ఎన్టీఆర్ బీచ్ లో నిర్వహిస్తున్న 12వ అంతర జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ ఛాంపియన్షిప్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ కమిషనర్ భావన, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాల క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 12వ అంతర జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ ఛాంపియన్షిప్-2025 క్రీడలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రకటన చేశారు. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ సందర్భంగా బెలూన్లు ఎగురవేశారు. అనంతరం జిల్లా కలెక్టరు, కమిషనర్, ఎమ్మెల్యే చేతులు మీదుగా క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 12వ అంతర జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు కాకినాడ సముద్రతీరంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాను కాకినాడ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తొలి రోజుల్లో బీచ్ సందర్శనకు వచ్చినప్పుడు ఈ ప్రదేశం అంతా అపరిశుభ్రంగా ఉండేదన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తో పాటు రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుంచి నిత్యం కాకినాడ సముద్ర తీర ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు వస్తూ ఉంటారని, ఈ ప్రాంతాన్ని సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో గత నాలుగు నెలలుగా శ్రమించి బీచ్ ను అందంగా తీర్చిదిదం జరిగిందన్నారు. రానున్న 3 నెలల్లో సుమారు 2.5 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఈ సముద్ర తీరంలో చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పర్యాటకులకు కనీస అవసరాలైన మరుగుదొడ్లు తాగునీరు, లైట్లు, బెంచీలు వంటివి ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లా అధికార యంత్రంగం ఈ సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధికి ఇంతగా పాటుపడుతున్నా.. కొంతమంది ఎప్పటికప్పుడు ఈ ప్రాంతాన్ని అంతటినీ అపరశుభ్రంగా చేస్తున్నారన్నారు. ఇంత సుందరమైన సముద్ర తీర ప్రాంతాన్ని పాడు చేయకుండా అధికారులకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మూడు రోజులపాటు జరిగే ఈ బీచ్ కబడ్డీ పోటీలను ప్రతి ఒక్కరు ఆస్వాదించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. కాకినాడ నగరపాల సంస్థ కమిషనర్ మాట్లాడుతూ కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో బీచ్ సుందరీకరణకు కృషి చేయడం జరుగుతుం దన్నారు. కూడ ఆధ్వర్యంలో బీచ్ లో ఏర్పాటుచేసిన ఎయిర్ క్రాఫ్ట్ ను కూడా అతి త్వరలోనే సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. కాకినాడ సముద్ర తీరప్రాంతంలో ఇటువంటి టోర్నమెంట్లు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ సహకారంతో కాకినాడ జిల్లా కబడ్డీ అసోసియేషన్ మొట్ట మొదటిసారిగా కాకినాడ బీచ్ లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాకినాడ ఎన్టీఆర్ బీచ్ లో గతంలో బీచ్ ఫెస్టివల్ జరిగేవని, కాని కోవిడ్, ఇతర కారణాలతో కొంతకాలంగా బీచ్ ఫెస్టివల్స్ నిర్వహించడం లేదన్నారు. మరలా ఇప్పుడు 12వ అంతర జిల్లా రాష్ట్ర బీచ్ కబడ్డీ ఛాంపియన్షిప్ నిర్వహించుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ టోర్నమెంట్ నేటి నుంచి నాలుగో తేదీ వరకు మూడు రోజులు పాటు జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13 జిల్లాల నుంచి సుమారుగా 150 మంది క్రీడాకారులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని ఎమ్మెల్యే పంతం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో మంచి ప్రదర్శన చేసిన క్రీడాకారులను మే 15 నుంచి 20 వరకు మచిలీపట్నంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ బీచ్ కబడ్డీ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీఎం అండ్ హెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి శ్రీనివాస్ కుమార్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, జిల్లా పంచాయతీ అధికారి వి. రవికుమార్, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, కేఎస్పీఎల్ సీఈవో మురళీధర్, డీఆర్డీఏ పీడి జీ. శ్రీనివాసరావు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.








## భీమవరం విశిష్ట సేవాతత్పరులకు ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలు



**భీమవరం, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
పద్మశ్రీ ఎన్టీఆర్ జయంతి వజ్రోత్సవాల్లో శనివారం విజయవాడ ఐలాపురం భవన్లో పిలాంద్ర ఫిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశిష్ట సేవాతత్పరులకు ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలను అందించారు. వీరిలో భీమవరంకు చెందిన మాజీ కౌన్సిలర్ వాసర్ల ముత్యలరావు, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి లకు ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలను అందించి సత్కరించారు. శాసన మండలి సభ్యులు బుద్ద ప్రసాద్, దుబాయ్ తెలుగు మహాసభల నిర్వాహకులు సిహెచ్ రాజశేఖర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు హారిక, రచయిత కత్తిమండ పద్మకర్, నిర్వాహకులు అద్దంకి రాజా లు చేతుల మీదుగా పురస్కారాలను అందుకున్నామని వారు తెలిపారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఆర్.మాలిని**



**ఏలూరు మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని అటువంటి స్కానింగ్ సెంటర్లను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఆర్.మాలిని హెచ్చరించారు. . స్థానిక జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఛాంబర్లో పిసి %ఉ% పియన్ డిటి యాక్టు -1994 అమలుపై ఏర్పాటైనా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఆర్.మాలిని అధ్యక్షతన వైద్యాధికారులు, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ,పురుషులు ఇరువురు సమానమేనని, నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోను తక్కువ కాదన్నారు.అందుకే ఈనాడు అన్నిరంగాల్లోనూ స్త్రీలు మగవారితో సమానంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో గర్భస్రావానికి సిద్ధ పడుతున్నారని ఇది చాలా బాధాకరం అని, ఇటువంటి సంఘటనలు రూపు మాపడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం తీసుకు వచ్చి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించి గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ కేంద్రాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టం పటిష్టంగా అమలు పరిచి, జిల్లాలో స్త్రీ నిష్పత్తిని గణనీయంగా పెంచుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రవేటు 115 స్కానింగు సెంటర్లలో ఏప్పటికప్పుడు అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో నివేదికలను అందించాలని అన్నారు . అలాగే రిజిస్టర్లు, రికార్డులు,ఓపెన్ నిర్వహణ తాలూకా రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని,కంప్యూటరు డేటాను కూడా పరిశీలన చేయాలన్నారు.ఎక్కడైనా లింగనిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అటువంటి స్కానింగు సెంటర్ల పై అధికారుల బృందంతో వెళ్ళి విచారణ చేసి,రుజువైతే ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేసి,జరిమానా వేసి జైలు శిక్ష విదింస్తామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఆర్.మాలిని అన్నారు.ఈ సమావేశంలో డెమో ఇంచార్చి డా.కె.ప్రదీప్తి, వైద్యాధికారులు డా.ఏ.దీపక్ కుమార్, డా.కె.భాను శైలజ, పిపి కె.సీతా రామారావు, న్యాయవాది వడ్డి సత్యరవి, హెల్త్ ఎడ్యుకేటరు యన్.విజయకుమార్, డిప్యూటీ డెమో డి.నాగ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం



**ఏలూరు మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
పెదపాడు శాఖా గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థిని విద్యార్థులకు డీ.కే.చదువుల బాబు రచించిన"అప్పు-నిప్పు" పుస్తకంలోని"అధిక ప్రసంగం" అనే కథను విద్యార్థులచే చదివించడం, పుస్తక సమీక్ష చేయించడం జరిగినది. అనంతరం రీసోర్స్ పర్సన్ స్థానిక గురుకులం పాఠశాల ఉపాధ్యాయురాలు సురపనేని సుజనా కుమారి చే తొలి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జీవిత చరిత్రను విపులంగా విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిగా తెలియపరచి,బాల బాలికలను కొన్ని ప్రశ్నలు అడగడం జరిగినది. తరువాత ఇండోర్ గేమ్స్ లో భాగంగా క్యారమ్స్ ఆట నేర్పించి ఆడించుట జరిగినది. ఈ కార్యక్రమమునకు 28 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనినారు, ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది పాల్గొనని విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ అందచేశారు.

## సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి.

**-రూ.5.73 కోట్లతో చేపట్టిన 52 సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**





**ఏలూరు మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
జిల్లాలో రూ. 5.73 కోట్లతో చేపట్టిన సోషల్ వెల్ఫేల్ హాస్టల్స్ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో హాస్టల్స్ అభివృద్ధి పనుల పురోగతిపై సోషల్ వెల్ఫేర్ అధికారులు, పంచాయితీరాజ్, సమగ్రశిక్ష, ఆర్ అండ్ బి , పబ్లిక్ హెల్త్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్టల్స్ లో విద్యార్ధులకు మంచి వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. అన్ని హాస్టల్స్ లో రన్నింగ్ వాటర్, టాయిలెట్లు, బాత్ రూమ్స్ లకు తలుపులతో మరమ్మతు పనులు పూర్తిచేయాలన్నారు. వేసవి సెలవులు అనంతరం హాస్టల్స్ తెరిచేనాటికి పురోగతిలో ఉన్న పనులన్నీ పూర్తిచేయాలన్నారు. సంబంధిత పనులు విద్యార్ధుల అవసరాలకు అనుగుణంగా ఉండాలని, సంబంధిత సంక్షేమ హాస్టల్స్ అధికారులు పనుల నాణ్యతను పరిశీలించాలన్నారు. శిథిలావస్థలోవున్నట్లు గుర్తించిన 8 సంక్షేమ హాస్టల్స్ విషయంలో భవనాలు తొలగించడం, నూతన హాస్టల్స్ నిర్మాణానికి ప్రతిపాధనలు సిద్దంచేసి సమర్పించాలన్నారు. ఇంకా హాస్టల్స్ లో చేపట్టవలసిన అత్యవసర పనులను గుర్తించి అంచనాలతో జాబితాను సమర్పిస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో సోషల్ వెల్ఫేర్ ఇన్ చార్జి జాయింట్ డైరెక్టర్ ఎం. ముక్కంటి, పంచాయితీరాజ్, సమగ్రశిక్ష, ఆర్ అండ్ బి , పబ్లిక్ హెల్త్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇంజనీర్లు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, ఉపకరణాలు పంపిణీ-బత్తుల.

**కోరుకొండ మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
రాజానగరం ఎంపిడివో కార్యాలయం వద్ద పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమానికి (2025) రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు.శనివారం రాజానగరం నియోజకవర్గంలోని రాజానగరం,సీతానగరం,కోరుకొండ, గోకవరం మండలాలకు చెందిన పలువురు దివ్యాంగులకు వీల్ చైర్స్,ట్రై సైకిల్స్, చెవిటి మెషిన్ లు వంటి ఉపకరణాలను శాసనసభ్యులు బలరామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమ ప్రభుత్వమని,ప్రతీ ఒక్కరి అవసరాలను తెలుసుకుని వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. నేడు ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు పలు రకాల ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాజానగరం ఎంపీడీఓ ఝాన్సీ, విద్యాశాఖ అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిష్టకరణాలను కేంద్రం ఓబీసీలుగా గుర్తించాలి

**-రాష్ట్ర సంఘం అధ్యక్షుడు రాజా డిమాండ్-రాజమండ్రిలో త్వరలో శిష్టకరణాల కమ్యూనిటీ హాలు-జిల్లా శిష్ట కరణ సంక్షేమ సంఘం ఆవిర్భావ సభ, ఆత్మీయ కలయిక**




**రాజమహేంద్రవరం, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
శిష్టకరణాలను కేంద్రం ఓబీసీలుగా గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అక్కుమహంతి నాగేశ్వరరావు (రాజా) డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా శిష్ట కరణ సంక్షేమ సంఘం ఆవిర్భావ సభ, కార్యవర్గ ఆత్మీయ కలయిక శేషయ్యమెట్ట రజక సేవా సంఘం కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పొట్నూరు శివ సూర్య ప్రకాశరావు (రవి) అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు రాజా మాట్లాడుతూ కేంద్ర మంత్రి కె రామ్మోహన్ నాయుడు సహకారంతో ఓబీసీల గుర్తింపు సాధిస్తామన్న ఆశాభావం వ్యక్తంచేశారు. ఆలాగే రాజమండ్రిలో జిల్లా సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు. 200 గజాల స్థలం సేకరించి సాధ్యమైనంత త్వరగా కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తి చేసేందుకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా సంఘం గౌరవాధ్యక్షుడు, సలహామండలి ముఖ్య సభ్యుడు బట్లంకి ప్రకాష్ మాట్లాడుతూ రాజమండ్రిలో శిష్ట కరణాల ఓటింగ్ పదివేల వరకు ఉంటుందని అందరూ ఐకమత్యంతో ముందుకు వెళ్ళాలని కోరారు. కలిసికట్టుగా కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తి చేద్దామని చెప్పారు. కార్తిక వన భోజనాలు ఏర్పాటు చేసి సంఘీయుల ఐక్యత మరింతగా పెంచుతామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా అతిథులకు, పలువురు పూర్వ కార్యవర్గ ముఖ్యులకు ఆత్మీయ సత్కారం చేశారు. సమావేశంలో గౌరవ అతిథిగా సంఘం ఉపాధ్యక్షుడు, సలహామండలి సభ్యుడు వీణం వెంకటేశ్వరరావు(బిల్డర్ చిన్న), ప్రత్యేక ఆహ్వానితులుగా రాజమండ్రి యూనిట్ అధ్యక్షుడు ఎస్వీఎస్ శ్రీనివాసరావు, కార్యదర్శి డబ్బీరు విజయ దివాకర్, డబ్బీరు ఆనంద్,రవుతుల సత్తిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానాపురపు గౌరీ శంకరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘుపాత్రుని సాయిబాబు, ఉపాధ్యక్షుడు వీణం రామచంద్రరావు, అడ్మిన్ కార్యదర్శి కుప్పిలి రవిశంకర్, సహాయ కార్యదర్శి దీప్తి మహంతి ప్రకాష్, కోశాధికారి వేణు రమణ, ఉప కోశాధికారి ఏనుగుల వీర్రాఘవరావు, కార్యనిర్వాహణ కార్యదర్శి పివి రవికుమార్, వీణం వెంకట రమణ, రాష్ట్ర కోశాధికారి బెహరా రాధా కుమారి, బద్రిమహంతి వెంకటరావు, శేఖరమంత్రి హేమ సుందర్, ఎస్ఎస్ పట్నాయక్, బలివాడ సత్యారావు, చక్రధర్ మహంతి కవిత, వీణం సుబ్బారావు, డబ్బీరు సత్య ప్రసాద్, వైఎస్ఆర్ ప్రసన్నకుమార్, జెవిజిఆర్ పట్నాయక్, వీణం వీరబాబు, ఏలూరి వెంకన్న, వీణం నాగేశ్వరరావు, ఏలూరి సీతారాం, విన్నకోటి సత్యనారాయణ, వీణం సూర్యం, కిమ్మి బుచ్చి రత్న రవి కుమార్, వివిఎస్వి ప్రసాదరావు, పక్కి గంగాధర్, రవుతుల వీరభద్రరావు, రవుతుల హనుమంతరావు, రవుతుల సూర్య భాస్కరరావు, విష్ణుమహంతి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులకు ,పూర్వ అధ్యక్షులకు ఆత్మీయ సత్కారం చేశారు.

## లిటిల్ గేమ్స్ ప్లే స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
విద్యార్థులకు సమగ్ర విద్య అందించాలని, పచ్చని వాతావరణంలో ప్లే స్కూల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం డిఎన్నార్ కళాశాల రోడ్డులో శనికారం లిటిల్ గేమ్స్ ప్లే స్కూల్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలన్నారు. ప్లే స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్లు రామ్ ప్రకాష్, మణికంఠ, తేజ, రవి మహేష్ కుమార్ మాట్లాడుతూ అనుభవం అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందిస్తున్నామని, డిజిటల్ తరగతులు, విశాలమైన ఇండోర్ ప్లే, యాక్టివిటీ ఏరియా, నిరంతర టీచర్లు హెల్పర్స్ ఆయాల పర్యవేక్షణలో లిటిల్ గేమ్స్ ప్లే స్కూల్ నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో యడ్లపల్లి సత్యనారాయణ, ఏడుకొండలు, జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రివర్ ఫ్రంట్‌తో మారనున్న గోదావరిగట్టు రూపురేఖలు

**-7 న రివర్ ఫ్రంట్ పనులకు శంకుస్థాపన**

**-పదినెలల్లో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు చేశాం**

**- దేవీచౌక్... పుష్కర ఘాట్ రాళ్ళపై విజిలెన్స్ విచారణ**

**-వైసిపి అవినీతి తేలాక ఆ రెండుచోట్ల సీసీ రోడ్లు**

**-రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, మే 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
నగర ప్రజల 15 ఏళ్ళ కల నెరవేర్చేందుకు రూ.8 కోట్లతో రివర్ ఫ్రంట్ పనులకు ఈ నెల 7వ తేదీన శంకుస్థాపన చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రివర్ ఫ్రంట్‌తో గోదావరిగట్టు రూపురేఖలు మారనున్నాయని వ్యాఖ్యానించారు. 9వ వార్డు పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో రూ. 90 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శనివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజమండ్రిని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో రివర్ ఫ్రంట్ పనులకు శ్రీకారం చుట్టామని అప్పర్ ప్రామినేట్ ముందుగా చేస్తున్నామని, లోయర్ ప్రామినేట్ పనులకు ఇరిగేషన్ వారి నుంచి అనుమతి రావలసి ఉందని, వచ్చాక ఆ పని కూడా రూ.14 కోట్లతో చేస్తారని అన్నారు. దీంతో మొత్తం రూ.22 కోట్లతో రివర్ ఫ్రంట్ పూర్తవుతుందని ఆయన చెప్పారు. నెక్స్ట్ లెవెల్‌కు వెళ్ళడమంటే ఇది అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. వైసీపీ హయాంలో వెంకటేశ్వర నగర్ రోడ్డుకు నిధులు మంజూరైనా అక్కడ తమ ఓటర్లు లేరనే తప్పుడు భావనతో కక్షపూరితంగా సంవత్సరాల తరబడి ఈ రోడ్డు వేయలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. ఓటర్లు ఎప్పుడూ ఒకేవైపు ఉండరని, పనులు చేసి వారిని తమవైపు ఆకర్షించుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతోందని, కాని వైసీపీ ఐదేళ్ళ పాలనలో పరిమితంగా కొన్ని ప్రాంతాల్లోనే పనులు జరిగాయని విమర్శించారు. ఆ పార్టీ నాయకులు అవసరమైన చోట్ల అభివృద్ధి పనులు చేపట్టకుండా అనవసరమైన చోట డివైడర్లు, ఫుట్ పాత్‌లు నిర్మించి వాటికి బిళ్ళలు, ట్యాక్స్ అతికించి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దేవీచౌక్, పుష్కర ఘాట్ వద్ద వేసిన రాళ్ళు తన్నుకుని ప్రజలు పడిపోతున్నారని అసలు ఈ రెండు ప్రాంతాల్లో ఈ రాళ్ళు ఎందుకు వేశారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. విమానంలో ప్రయాణం చేసేటప్పుడు టర్బన్ ల్కెన్ జోన్ వస్తోందని, ప్రయాణికులు సీటు బెల్టు పెట్టుకోవాలని పైలట్ అనౌన్స్ చేస్తాడని, ఆ టర్బన్ ల్కెన్ జోన్ రాగానే విమానం ఊగిపోతుంటుందని ఆయన చెబుతూ అలాగే దేవీ చౌక్, పుష్కర ఘాట్ వచ్చేసరికి టర్బన్ జోన్ మాదిరి వాహనాలు దడదడలాడి పోతుంటాయని అన్నారు. నగర కమిషనర్ వచ్చినప్పటి నుంచి దేవీచౌక్, పుష్కర ఘాట్ వద్ద రోడ్డు వేద్దామని చెబుతున్నారని, అయితే ఈ రాళ్లు ఎందుకు వేశారనేదానిపై విజిలెన్స్ విచారణ జరిపిస్తున్నామని వైసీపీ వారి అవినీతి తేలాక సీసీ రోడ్లు వేస్తామని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పది నెలల్లో నగరంలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశామని చెప్పారు. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గాదాలమ్మ నగర్, లోలుగు నగర్‌లో 10వ వార్డులో రెండు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. అవసరమైన చోట పనులు చేస్తున్నామని, వైసీపీ పాలనలో అనవసరమైన చోట కోట్లు ఖర్చు చేశారని, కంబాల పార్కులో నిధులన్ని కుమ్మరించారని, ఇప్పుడు తాము నగరంలోని 21 పార్కులను సుందరీకరణ చేసేందుకు రూ.10 కోట్లు కేటాయించామని చెప్పారు. పుష్కరాలకు రూ.2 వేల కోట్లు అంచనాలు పంపించామని రానున్న రోజుల్లో రాజమండ్రి నగరాన్ని నెక్స్ట్ లెవెల్‌కు తీసుకు వెళతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నా వైఖరి నుంచి వెనక్కి తగ్గను: శుభ్‌మన్ గిల్

**రనౌట్ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తూ అంపైర్లతో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వాగ్వాదం చేసిన సంగతి తెలిసిందే. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో గిల్ 76 పరుగుల వద్ద ఔటయ్యాడు. దీంతో తన అసహనాన్ని వ్యక్తంచేశాడు. మ్యాచ్ అనంతరం ఇదే విషయంపై స్పందించాడు. అయితే, తాను చేసిన వ్యాఖ్యలపై వెనక్కి తగ్గనని స్పష్టంచేశాడు.**




### గిల్ జిగేల్

"నాకు, అంపైర్‌కు మధ్య చాలా డిస్కషన్ జరిగింది. కొన్నిసార్లు భావోద్వేగానికి గురికావాల్సి వస్తుంది. విజయం కోసం 110 శాతం కృషి చేస్తున్నప్పుడు ఇలాంటివన్నీ సహజం. నేను నా వైఖరి నుంచి వెనక్కి తగ్గను. అక్కడ నా ఉద్దేశం ఏంటో చెప్పా. ఎస్ఆర్‌హెచ్‌పై గెలిచి ప్లేఆఫ్స్‌కు చేరువ కావడం ఆనందంగా ఉంది. స్కోరు బోర్డును ఎలా ముందుకు తీసుకెళ్లాలో మాకు తెలుసు. ఇక్కడ సిక్స్‌లు కొట్టడం చాలా కష్టం. టాప్ - 3 బ్యాటర్లు రాణించడం బాగుంది. మున్ముందూ మా అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని గిల్ వ్యాఖ్యానించాడు.

### అసలేం జరిగిందంటే?

శుభ్‌మన్ గిల్ 38 బంతుల్లో 76 పరుగులు చేశాడు. సెంచరీ దిశగా వెళ్తోన్న అతడిని రనౌట్ నిర్ణయం పెవిలియన్‌కు చేర్చింది. హర్షల్ పటేల్ విసిరిన త్రోను క్లాసెన్ అందుకునే ప్రయత్నం చేయగా.. బంతి గ్లవ్స్‌ను తాకి స్టంప్‌నకు పక్కగా వెళ్లింది. అదే సమయంలో అతడి గ్లవ్ స్టంప్‌ను తాకడంతో బెయిల్స్ లేచాయి. చాలాసేపు రీప్లేను పరిశీలించిన మూడో అంపైర్ గిల్ ఔట్ అని ప్రకటించాడు. బంతి స్టంప్‌ను తాకినట్లు కానీ, బంతి క్లాసెన్ చేతిలో ఉండగా గ్లవ్ స్టంప్‌ను కొట్టినట్లు కానీ స్పష్టత లేకపోయినా అంపైర్ ఔటివ్వడం ఆశ్చర్యపరిచింది. ఈ నిర్ణయంపై గుజరాత్ కెప్టెన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశాడు. మైదానం నుంచి బయటికి వస్తూ అక్కడున్న అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు. అంపైర్‌తో వాగ్వాదం చేసిన నేపథ్యంలో గిల్‌పై భారీ మొత్తం జరిమానా పడే అవకాశం లేకపోలేదని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# వీడ్కోలు విషయంలో ధోనీ ఆలోచన అదే: సునీల్ గావస్కర్

**ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఆటతీరు ఈసారి అభిమానులను ఆకట్టుకోలేదు. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి ఎలిమినేట్ అయిన సీఎస్కే ఇవాళ చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడేందుకు సిద్ధమవుతోంది. కెప్టెన్ ఎంఎస్ ధోనీ నాయకత్వం చేపట్టినా ఆ జట్టు ఫలితాల్లో పెద్దగా మార్పు రాలేదు. ధోనీకిదే చివరి సీజన్ అనే వ్యాఖ్యలు వినిపిస్తున్న వేళ.. క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ మాత్రం విభిన్నంగా స్పందించాడు. ధోనీ తీసుకొనే నిర్ణయం ఎప్పుడూ సరిగ్గానే ఉంటుందని వ్యాఖ్యానించాడు. అదే సమయంలో సీఎస్కే మేనేజ్‌మెంట్‌కు గావస్కర్ ఓ సూచన చేశాడు.**




"ఏ ప్లేయర్ అయినా సరే తన కంటే తాను ప్రాతినిధ్యం వహించే జట్టు ప్రయోజనం కోసం నిర్ణయాలు తీసుకుంటాడు. ధోనీ ఈ సీజన్‌లో ఆడాలని నిర్ణయిం చుకోవడం కూడా అందులో భాగమే. సీఎస్కేకు ఏది మంచిదైతే తను అదే చేస్తాడు. భవిష్యత్తులోనూ ఏదైనా డెసిషన్ తీసుకుంటే సీఎస్కే మంచిదా? కాదా? అనే ఆలోచిస్తాడు. అంతేగానీ, తనకు మంచిదా? కాదా? అనేది ఆలోచించడు" అని వ్యాఖ్యానించాడు.

### బౌలింగ్‌పై దృష్టిపెట్టాల్సింది..

"ఈ సీజన్‌లో సీఎస్కే ఆటతీరులో పెద్దగా దూకుడుగా లేదు. ఆ జట్టు బౌలింగ్ ఇబ్బందికరంగా ఉంది. వచ్చే సీజన్‌లో బలంగా దూసుకురావాలంటే బౌలింగ్‌పై దృష్టిపెట్టాలి. ఆక్షన్ స్ట్రాటజీలో ఈసారి కాస్త వెనుకబడినట్లు అనిపిస్తోంది. టాలెంట్‌ను గుర్తించే క్రమంలో ఇతర జట్ల కంటే సీఎస్కే మెరుగు కావాల్సి ఉంది. కేవలం బ్యాటర్లపైనే ఆశలు పెట్టుకోకూడదు. బౌలింగ్ చాలా కీలకం. నిలకడగా వికెట్లు తీసే బౌలర్లను ఎంపిక చేసుకోవాలి. వచ్చే సీజన్‌కు ముందు మినీ వేలం ఉంటుందంటున్నారు. అప్పుడైనా బౌలింగ్ యూనిట్‌ను బలోపేతం చేసుకోవాలి" అని సునీల్ గావస్కర్ పేర్కొన్నాడు.

# ఆర్సీబీ.. ఇంకొక్క అడుగు

**గెలిస్తే ప్లేఆఫ్స్ బెర్తు దాదాపు ఖాయం**




**బెంగళూరు:** కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో తడబడుతూ సాగుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్లో నిలకడగా ఆడి పాయింట్ల పట్టికలో పైపైన సాగుతుండడం అభిమానులకు అమితానందాన్నిస్తోంది. వారి ఆనందాన్ని రెట్టింపు చేస్తూ మిగతా జట్లన్నింటికంటే ముందుగా ప్లేఆఫ్స్ బెర్తును ఖాయం చేసుకునే అవకాశం ఆ జట్టు ముందు నిలిచింది. 10 మ్యాచ్‌లాడి 7 విజయాలు సాధించిన ఆర్సీబీ.. శనివారం సొంతగడ్డపై చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఢీకొనబోతోంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే తిరిగి పట్టికలో అగ్రస్థానానికి చేరడమే కాదు.. దాదాపుగా ప్లేఆఫ్స్ బెర్తును కూడా ఖాయం చేసుకుంటుంది. ఈ సీజన్లో ఇప్పటికే చెన్నైని దాని సొంతగడ్డపై బెంగళూరు ఓడించింది. 17 ఏళ్ల విరామం తర్వాత చెపాక్‌లో చెన్నైపై ఆర్సీబీ గెలవడం విశేషం. అయితే బయటి వేదికల్లో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన బెంగళూరు.. సొంతగడ్డపై మాత్రం 4 మ్యాచ్‌ల్లో ఒక్కటే గెలిచింది. మరోవైపు చెన్నై 10 మ్యాచ్‌ల్లో 8 ఓటములతో ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసుకు దూరమైంది. మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిచి కొంచెం పరువు దక్కించుకోవాలని ఆ జట్టు చూస్తోంది. రుతురాజ్ గాయపడడంతో జట్టు పగ్గాలందుకున్న ధోని కూడా సీఎస్కే రాత మార్చలేకపోయాడు. మహి ఇంకో సీజన్ ఆడడం అనుమానంగా మారిన నేపథ్యంలో అతణ్ని, కోహ్లిని ఓ మ్యాచ్‌లో చూడడం ఇదే చివరిసారి కావచ్చన్న అంచనాతో అభిమానులు ఈ మ్యాచ్ మీద ప్రత్యేక ఆసక్తి కనబరుస్తున్నారు.

# అందుకే టీ20లకు వీడ్కోలు

2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన వెంటనే కెప్టెన్ రోహిత్‌శర్మతో పాటు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఎందుకు టీ20ల నుంచి తప్పుకున్నానో మాత్రం చెప్పలేదు. చాలా నెలల తర్వాత కోహ్లి.. ఆర్సీబీ పాడ్‌కాస్ట్‌లో ఇందుకు కారణాన్ని వెల్లడించాడు. వచ్చే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని యువ క్రికెటర్లకు అవకాశం ఇవ్వడానికే తానీ నిర్ణయం తీసుకున్నట్లు అతడు తెలిపాడు. "టీ20ల్లోకి వచ్చేందుకు కొంతమంది యువ ఆటగాళ్లు వేచి చూస్తున్నారు. ఒత్తిడిని తట్టుకుంటూ, ప్రపంచంలో భిన్నమైన పిచ్‌లపై ఆడుతూ రాబోయే టీ20 ప్రపంచకప్ నాటికి రాటుదేలాలంటే.. యువ ఆటగాళ్లకు కనీసం రెండేళ్ల సమయం కావాలి. అప్పుడే వాళ్లు చాలినన్ని మ్యాచ్‌లు ఆడగలుగుతారు. ప్రపంచకప్‌కు సన్నద్ధం అవుతారు. అందుకే టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్ కావాలని నిర్ణయించుకున్నా" అని విరాట్ తెలిపాడు. అంతర్జాతీయ టీ20లకు దూరమైనా.. ఐపీఎల్-18లో విరాట్ అదరగొడుతున్నాడు. బెంగళూరు తరఫున ఇప్పటిదాకా 10 మ్యాచ్‌ల్లో 63.29 సగటుతో 443 పరుగులు సాధించాడు.

# హార్దిక్.. ఏడు కుట్లు పడినా



ముంబయి: రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య ప్రత్యేక కళ్లద్దాలతో కనిపించాడు. అతడు అలా కళ్లద్దాలు పెట్టడానికి కారణం ఉంది. సాధనలో ఓ స్థానిక స్పిన్నర్ బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడే ప్రయత్నంలో హార్దిక్ కంటి సమీపంలో బంతి గట్టిగా తగిలి గాయమైంది. ఏడు కుట్లు పడ్డాయి. ఇబ్బందికర పరిస్థితి ఉన్నా.. రాజస్థాన్ మ్యాచ్‌లో ఈ ఆల్‌రౌండర్ బరిలో దిగాడు. కుట్లు కనిపించకుండా కళ్లద్దాలు పెట్టాడు. ఈ మ్యాచ్‌లో అతడు బ్యాట్, బంతితో రాణించాడు. కేవలం 23 బంతుల్లోనే అజేయంగా 48 పరుగులు చేసిన హార్దిక్. సూర్యకుమార్ తోడుగా 97 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి ముంబయి భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. తర్వాత ఒక ఓవర్ వేసి రెండే పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. రాజస్థాన్‌ను వంద పరుగుల తేడాతో చిత్తు చేసిన ముంబయి.. వరుసగా ఆరో విజయంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది.

# ఎప్పటికీ వదులుకోను




**ముంబయి: భారత్ తరఫున మళ్లీ ఆడాలన్న కోరిక, ఆకలిని వదులుకోనని కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానె అన్నాడు. 2023 జులైలో చివరిసారిగా టెస్టు మ్యాచ్ ఆడిన 36 ఏళ్ల రహానె.. 2018 ఫిబ్రవరిలో ఆఖరి వన్డేలో బరిలో దిగాడు. "భారత జట్టులోకి మళ్లీ రావడానికి ఇష్టపడతా. పునరాగమనం చేయాలన్న కోరిక, ఆకలి, ఉత్సాహం ఇంకా అలాగే ఉన్నాయి. ప్రస్తుతానికి ఐపీఎల్ మీదే నా దృష్టంతా. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూద్దాం. కాకపోతే నేను ఏదీ తొందరగా విడిచిపెట్టను. ఎల్లప్పుడూ మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తా. 100 శాతానికి పైగానే ఇస్తా. దేశవాళీ క్రికెట్ కూడా ఆడుతున్నా. ఆటను బాగా ఆస్వాదిస్తున్నా. ప్రతిరోజూ నిద్రలేవగానే నేను సాధించాల్సిన లక్ష్యాల గురించే ఆలోచిస్తా. దేశానికి ప్రాతినిధ్యం వహించడం కంటే ఉన్నతమైనది మరొకటి లేదు" అని రహానె తెలిపాడు.**

# ఆ జట్టు 18 ఏళ్ల నిరీక్షణకు తెరపడొచ్చు: సునీల్ గావస్కర్




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. వరుసగా విజయాలు సాధించి ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత మెరుగుపర్చుకున్న ఆర్సీబీ 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించే అవకాశం ఉందని వ్యాఖ్యానించాడు. దానికి కారణం సమష్టిగా అన్ని విభాగాల్లో రాణించడం వల్ల ఇది సాధ్యమవుతోందని తెలిపాడు. ఇవాళ చిన్నస్వామి స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో బెంగళూరు తలపడనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే ప్లేఆఫ్స్ బెర్తు ఖాయమవుతుంది.

### ఆర్సీబీ.. ఇంకొక్క అడుగు

"రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుతంగా ఆడుతోంది. బ్యాటింగ్‌లో సూపర్. ఫీల్డింగ్‌లోనూ మెరుస్తోంది. ఈ జట్టుకు ముంబయి ఇండియన్స్ నుంచి తీవ్ర పోటీ తప్పదు. చాలా దూకుడుగా ఆడుతోన్న జట్టు. అయితే, ఇదే విజయపరంపరను ముంబయి కొనసాగిస్తుందా? లేదా? అనేది ప్రశ్న. రాబోయే మూడు మ్యాచులు ముంబయికి చాలా క్లిష్టమైనవి. ఎలా ముందుకుసాగుతుందో చూడాలి. మరోవైపు ఆర్సీబీ మాత్రం టైటిల్ ఫేవరెట్ అని గట్టిగా చెప్పగలను" అని గావస్కర్ వెల్లడించాడు.

### ఆర్సీబీ చేసిందదే: ఇయాన్ మోర్గాన్

"ఆర్సీబీ చాలా విషయాల్లో కరెక్ట్ నిర్ణయాలను తీసుకుంది. అందులో ఫిల్ సాల్ట్‌ను ఎంపిక చేసుకోవడం ఒకటి. దీంతో విరాట్‌తో కలిసి టాప్ ఆర్డర్ బాధ్యతను అతడు అందుకొన్నాడు. దూకుడుగా ఆడటంతో మిడిలార్డర్‌పై పెద్దగా ఒత్తిడి లేకుండాపోయింది. ఇక ఆర్సీబీ బౌలింగ్‌ను చూస్తే చాలా బాగుంది. వరల్డ్ అత్యుత్తమ టెస్ట్ బౌలర్ అయిన జోష్ హేజిల్‌వుడ్ తనను టీ20 ఫార్మాట్‌కు మార్చుకొన్న తీరు అద్భుతం. ఒకవేళ మీరు ఆర్సీబీ ఫ్యాన్ అయితే ఈ విషయంలో సంతోషపడాలి. దూకుడైన ఆటతీరుతో ప్లేఆఫ్స్‌కు దూసుకుపోయేందుకు బెంగళూరు సిద్ధమైంది" అని మోర్గాన్ వెల్లడించాడు.

# నాని ఎదుగుదల ఇలా..

## వంద కోట్లు కూడా భలే సులువు అయిపోయిందిగా.

**ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఇప్పుడు స్టార్ హీరోగా ఎదిగాడు నాని. ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చిన నాని ఇప్పుడు మీడియం టైర్ హీరోల నుండి స్టార్ హీరోల లిస్ట్‌లోకి చేరాడు.**



నాని కష్టంతో పాటు అదృష్టం కూడా తోడు కావడంతో ఇండస్ట్రీలో నిలబడ్డాడు. మంచి మంచి విజయాలు అందిపుచ్చుకుంటూ తన రేంజ్ పెంచుకుంటూ వెళ్లాడు. పదేళ్ల ముందు 'భలే భలే మగాడివోయ్'తో 50 కోట్ల వసూళ్ల మార్కును అందుకుంటే అందరూ ఆశ్చర్యపోయారు. ఇక ఇప్పుడు వంద కోట్ల మార్కుని అవలీలగా చేరుకున్న నాని విమర్శకుల నోళ్లు మూయించాడు.రెండేళ్ల కిందట 'దసరా' అనే సినిమాతో వంద కోట్ల మైలురాయిని అందుకున్న నాని ఇప్పుడు 'హిట్-3'తో మరోసారి ఆ మైల్‌స్టోన్‌ను అందుకోవడం జరిగింది. ఇక నానికి వంద కోట్ల మైలు రాయి అందుకోవడం పెద్ద కష్టమేమి కాదని హిట్ 3తో అర్థమైంది. నాని నటించిన సినిమాలే కాదు ఆయన నిర్మించిన చిత్రాలు కూడా బాక్సాఫీస్ దగ్గర పెద్ద విజయం సాధించి నాని స్థాయిని పెంచుతున్నాయి. నాని కెరీర్లో ఓపెనింగ్స్ పరంగా ట్రేడ్ వర్గాలను ఎక్కువ ఆశ్చర్యపరిచిన సినిమా అంటే.. 'ఎంసీఏ' చిత్రం అని చెప్పవచ్చు.నాని కెరీర్లో తొలి పూర్తి స్థాయి మాస్ సినిమాగా వచ్చిన ఈ చిత్రం 2017లోనే రూ.15 కోట్ల మేర ఓపెనింగ్స్ రాబట్టి నాని రేంజ్‌ను ఒక్కసారిగా పెంచింది. ఇక ఈ సినిమా తర్వాత నుండి నాని సినిమాలకి పది కోట్లు ఓపెనింగ్ కామన్ అయింది. దసరా చిత్రం అయితే ఏకంగా రూ. 38 కోట్ల ఓపెనింగ్స్ రాబట్టింది. ఇక రీసెంట్‌గా వచ్చిన హిట్ 3 చిత్రం కాస్త వయొలెంట్‌గా ఉన్నా కూడా ఇందులో హీరోయిజం ఓ రేంజ్‌లో ఉండడం, చిత్రం మాస్‌కు కనెక్ట్ కావడం, ప్రి రిలీజ్ హైప్ పీక్స్‌కు చేరుకోవడంతో ఓపెనింగ్స్ ఏకంగా రూ.43 కోట్ల వసూళ్లు వచ్చాయి. 'హిట్-3'తో సక్సెస్‌తో నాని నెక్స్ట్ చిత్రం 'ది ప్యారడైజ్'కు కూడా కావల్సినంత హైప్ వచ్చింది. ఇప్పుడు ది ప్యారడైజ్ చిత్రానికి రూ.50 కోట్ల ఓపెనింగ్ అన్నది ఈజీ టార్గెట్ అని చెప్పొచ్చు. ఏదేమైన నాని రేంజ్ సినిమా సినిమాకి పెరుగుతూ పోతుండడం విశేషం

# అల్లు అర్జున్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్ కోసం బరిలోకి దిగిన ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్

**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రం కోసం సన్నద్ధమవుతున్నారు. కోలీవుడ్ సంచలన దర్శకుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ యొక్క స్క్రిప్ట్ కూడా పూర్తయింది. అంతేకాకుండా, అల్లు అర్జున్ ఈ చిత్రంలో మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.**



తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్ ఈ సినిమా కోసం అల్లు అర్జున్‌కు శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. స్టీవెన్స్‌కు టాలీవుడ్‌లో మంచి అనుభవం ఉంది. గతంలో ఆయన ఎన్టీఆర్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో కలిసి విజయవంతమైన చిత్రాలకు పనిచేశారు. టాలీవుడ్ సర్కిల్లో ఆయన అనుభవజ్ఞులైన ఫిట్‌నెస్ నిపుణులు. అయితే తాను అల్లు అర్జున్‌తో పని చేయబోతున్నట్లు స్టీవెన్స్ వెల్లడించాడు. ఈ విషయాన్ని స్వయంగా లాయిడ్ స్టీవెన్స్ ఈరోజు ద్వారా ధృవీకరించారు. అల్లు అర్జున్‌తో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఒక శక్తివంతమైన డాన్ మరియు మాఫియా నేపథ్యంలో సాగుతుందని సమాచారం. ఈ సినిమా షఉటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. యువ తమిళ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అల్లు అర్జున్ మరియు అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. లాయిడ్ స్టీవెన్స్ రాకతో అల్లు అర్జున్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారని అభిమానులు ఆశిస్తున్నారు.

## చాలా రోజుల తర్వాత దర్శనం ఇచ్చిన రానా-మిహికా జంట..

# వెకేషన్‌లో ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారుగా..



**టాలీవుడ్ ప్రముఖ నటుడు దగ్గుబాటి రానా లీడర్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వగా, బాహుబలి సినిమాతో దేశ వ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్నాడు.ఆ తర్వాత ప్రధాన పాత్రలో సినిమాలు చేస్తూనే సపోర్టింగ్ రోల్స్‌లో కూడా నటించి మంచి పేరు తెచ్చుకున్నాడు. ఓవైపు నిర్మాతగా చిన్న సినిమాలను ఎంకరేజ్ చేస్తూనే తను కూడా పలు సినిమాలలో ప్రధాన పాత్రలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నాడు. అయితే రానా ఈ మధ్య సినిమాలలో కనిపించింది చాలా తక్కువ. షోలు కూడా చేసింది లేదు. సోషల్ మీడియాలో పలకరించింది కూడా చాలా తక్కువ. అయితే చాలా రోజుల తర్వాత రానా తన భార్య మిహికాతో కలిసి కనిపించడంతో పిక్స్ వైరల్ అవుతున్నాయి.**


రానా, మిహికాలు 2020 ఆగస్టు 8న పెళ్లి చేసుకున్నారు. కరోనా సమయంలో వీరి పెళ్లి జరగడంతో పెద్దగా ప్రముఖులు ఎవరు హాజరు కాలేదు. వివాహం జరిగినప్పటి నుండి ఈ జంట ఎంతో అన్యోన్యంగా ఉంటూ వస్తూ ఉన్నారు. ఆ మధ్య మిహికా ప్రగ్నెంట్ అని ప్రచారం జరిగింది. కాని దానిపై క్లారిటీ లేదు. అయితే అమెరికా వెకేషన్లో భాగంగా న్యూయార్క్ టైమ్స్ వద్ద స్టైలిష్ లుక్స్ లో దిగిన పిక్స్ మిహిక షేర్ చేసింది. ఇందులో ఇద్దరు చాలా క్యూట్‌గా కనిపించారు. మిహికా అయితే హీరోయిన్‌ని మించిన అందంతో కనిపిస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో రానా, మిహికా ఫొటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక ఇదిలా ఉంటే కరోనా టైమ్ లో హౌస్ పార్టీ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకున్న రానా అందులో తెలిసినవాళ్లందర్నీ యాడ్ చేసుకున్నాడట. అలా ఓ సారి మిహికా పరిచయం కాగా, వారంలోనే రానా ప్రపోజ్ చేయడంతో షాక్ అయిందట మిహిక.నిజంగానే చెప్పాడా లేదంటే ప్రాంక్ చేస్తున్నాడా అని ముందు డౌట్ పడిందట. పెళ్లి చేసుకుంటా అని రానా క్లారిటీ ఇవ్వడంతో మిహికా కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. అలా వారి పెళ్లి కరోనా సమయంలో అతి కొద్ది మంది మధ్య జరిగింది.

# చాన్నళ్లకి పెద్ద ఈవెంట్‌లో సందడి చేయబోతున్న సమంత.. ఏం మాట్లాడనుంది



**అందాల ముద్దుగుమ్మ సమంత ఇటీవల సినిమాల స్పీడ్ తగ్గించింది. దీంతో జనాలతో ఇంటరాక్షన్ కూడా తగ్గింది. గతంలో అంటే మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ లేదంటే సినిమా ప్రమోషన్స్ సమయంలో కనిపించి సందడి చేసేది. కాని ఇప్పుడు అలా లేదు. స్లో అండ్ స్టడీగా వెళుతుంది. స్టార్ హీరోయిన్ గా సూపర్ ఫామ్ లో ఉన్న టైంలోనే సడెన్ గా బ్రేక్ తీసుకున్నారు సమంత. హెల్త్ ఇష్యు కారణంగా కెరియర్ లో లాంగ్ బ్రేక్ తీసుకోవడం, అదే సమయంలో ఓటీటీ ఆఫర్స్ రావడంతో సిల్వర్ స్క్రీన్ కు మరింత గ్యాప్ ఇచ్చారు చెన్నై చంద్రం. ఇక సమంత ఇప్పుడు నటి మాత్రమే కాదు నిర్మాత కూడా. ఓవైపు ఓటీటీ ప్రాజెక్ట్స్ లో నటిస్తూ , తను స్వయంగా నటించే సినిమాతోనే ప్రొడక్షన్ స్టార్ట్ చేయాలని భావించింది. కాని ఆ ప్రాజెక్ట్ డిలే కావడంతో శుభం అనే చిన్న సినిమాను ఆడియన్స్ ముందుకు తీసుకొస్తున్నారు**

ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఇందులో ప్రవీణ్ కాండ్రేగుల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రియ కొణతం, షాలిని కొండేపూడి.. పలువురు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో హారర్ కామెడీ సినిమాగా చిత్రాన్ని రూపొందించారు. మే 9న వరల్డ్ వైడ్‌గా విడుదల కానున్నఈ మూవీ ట్రైలర్ ఇప్పటికే విడుదల కాగా, దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే మూవీ రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్ స్పీడ్ పెంచింది. మే 4న వైజాగ్‌లోని ఆర్కే బీచ్‌లో సాయంత్రం 5 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరపనుంది.ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ ఈవెంట్‌కి సమంత హాజరు కానుందా, వస్తే తన సినిమాల గురించి ఏవైన అప్‌డేట్స్ ఇస్తుందా, ఎలాంటి ఆసక్తికర విషయాలు పంచుకోబోతుంది అని ఆమె అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే నిర్మాతగా సక్సెస్‌లు సాధించలేక చాలా మంది వెనకడుగు వేస్తున్న సమయంలో సమంత ఓ అడుగు ముందుకేసి నిర్మాతగా మారింది. లైఫ్ లో రిస్క్ తీసుకోకపోతే ముందుకు వెళ్ళలేమంని చెబుతుంది. ఒకప్పుడు ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే భయపడేదాన్ని , ఇప్పుడు ఆ భయం లేదంటుంది.






# అల్లు అర్జున్ స్టైల్‌పై కామెంట్..

## జర్నలిస్ట్‌కి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన బన్నీ వాసు



**టాలీవుడ్ నటుడు, ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ బ్రహ్మానందం వైరల్ మీమ్ అయిన నెల్లూరు పెద్దారెడ్డి తాలూకా టీ షర్ట్ ధరించి వార్తల్లోకి ఎక్కిన విషయం తెలిసిందే. దీంతో బన్నీ వేసుకున్న టీ షర్ట్ వైరల్ గా మారింది. అయితే ఈ విషయం గురించి ఒక టాలీవుడ్ జర్నలిస్ట్ బన్నీకి వార్తల్లో ఉండడం ఎలాగో బాగా తెలుసు అంటూ ఒక ట్వీట్ వేశారు. అయితే ఈ విషయం స్పందించిన నిర్మాత బన్నీ వాసు జర్నలిస్ట్‌కి గట్టి కౌంటర్ ఇచ్చాడు.**

ప్రపంచం గర్వించదగ్గ బ్రహ్మానందం గారి లాంటి ఒక హాస్య నటుడిపై బన్నీ గారు తన అభిమానం చూపించడం కూడా తప్పైపోయిందా..? దాన్ని కూడా ఇలా వక్రీకరించాలా సార్..? ఆయన వేసుకున్న టీ షర్టు మీద ఇలాంటి లాజిక్ అప్లై చేస్తారా..? అక్కడ తన అభిమాన హాస్యనటుడు పై బన్నీ గారి ప్రేమ మీకు కనిపించలేదా..? మీ దృష్టిలో బ్రహ్మానందం గారిని బన్నీ గారు హైలైట్ చేసిన పాజిటివ్ కోణం మీకు కనబడలేదు కానీ అందులో ఇలాంటి కోణం ఒకటి వెతికారు.వీలైతే గొడవలు ఆపుదాం.. మంచి విషయాలను పాజిటివ్ గా చెబుదాం. నాకు స్పూర్తినిచ్చిన మనిషి చిరంజీవి గారు అంటూ జాతీయ వేదికపై నిన్ననే బన్నీ గారు చాలా బాగా మాట్లాడారు. ఆ వీడియో మీ నాలెడ్జ్ లో రాలేదనుకుంటా.. అలాంటివి మీరు పట్టించుకోరు. అలాంటి వాటిని హైలెట్ చేస్తే మనసులో మాట కొంచెం పాజిటివ్ గా కనిపిస్తుంది. ఇటువంటివి రాస్తే కాస్త మంచి జరుగుతుంది. ఇప్పటికే ఉన్న పొగ చాలు.. ఇంకా కొత్తవి ఎందుకు సార్..? అంటూ బన్నీ వాసు రాసుకోచ్చాడు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339